**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TEL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట   బుధవారం 2 జులై 2025   పేజీలు : 6   వెల : 2.00


## బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా

### ఎన్.రామచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నిక...




బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎన్.రామచంద్రరావు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధికారికంగా ప్రకటించిన అనంతరం అధ్యక్షుడి హెూదాలో రామచంద్ర రావు తొలిసారి మాట్లాడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'పేరుకే అధ్యక్షుడిని కానీ నేనెప్పటికీ కార్యకర్తను. మీ సేవకుడినే' అని ప్రకటించారు. కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులని తెలిపారు. 'ఉమ్మడి ఏపీలో జనసంఘ్ అభ్యర్థి పోటీచేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి కమ్యూనిస్టు పార్టీ గెలిచింది. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు' అని గుర్తుచేశారు. అదే ఉత్సాహంతో ఈరోజు తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నట్లు ఎన్.రామచంద్రరావు తెలిపారు. పార్టీ కోసం సైకిల్‌పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డామని.. పార్టీ ఈ స్థాయికి వచ్చిందంటే ఎంతో మంది కార్యకర్తల, నాయకులు త్యాగాలు ఉన్నాయని వివరించారు. కార్యకర్తల చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగిందని ప్రకటించారు. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాలవల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగిందని చెప్పారు. 'బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ. సిద్ధాంత బలం ఉన్న పార్టీ. కలిసికట్టుగా గొల్లకొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దాం' అని పార్టీ శ్రేణులకు రామచంద్ర రావు పిలుపునిచ్చారు. బీజేపీలో కొత్త, పాత అనే పంచాయితీ లేదని.. నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందేనని పేర్కొన్నారు. 'తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే. యువకులారా.. మహిళలారా బీజేపీలోకి రండి' అని పిలుపునిచ్చారు. 33 శాతం రిజర్వేషన్ల అమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయని చెప్పారు. తెలంగాణ ప్రజలంతా బీజేపీ వైపు చూస్తున్నారని తెలిపారు.

## తల్లిదండ్రులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేస్తున్నారా

### ఇలాంటి వారిపై ప్రభుత్వ ప్రత్యేక చర్యలు



తల్లిదండ్రులను గాలికి వదిలేస్తున్న రోజులివి. అయితే అలాంటి వారికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఏకంగా ఓ చట్టాన్నే తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తమను ప్రేమతో పెంచిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేస్తున్న కొంతమంది ఉద్యోగులపై కఠినంగా వ్యవహరించేందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముందుకొచ్చారు. అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకురానుంది. ఉద్యోగుల జీతం నుంచి 10-15 శాతం కోత విధించి, ఆ మొత్తాన్ని నేరుగా తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన ఆదేశించారు. సీఎం తీసుకున్న ఈ నిర్ణయంపై సానుకూల స్పందన వస్తోంది. తల్లిదండ్రులు జీవితాంతం తమ పిల్లల కోసం త్యాగాలు చేస్తారు. మంచి చదువు, సౌకర్యాలు కల్పించి వారిని స్థిరపడేలా చూస్తారు. ఈ దృష్ట్యా ప్రభుత్వం జీతాల్లో కోత విధించే యోచనతో ముందుకెళ్తోంది. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం ప్రకారం, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల నుంచి 10-15 శాతం కట్ చేసి, ఆ మొత్తాన్ని వారి తల్లిదండ్రుల ఖాతాలో నేరుగా జమ చేయనున్నారు. ఈ విషయాన్ని అధికారులు సమగ్రంగా పరిశీలించి అమలు చేయాల్సిందిగా సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇది ఉద్యోగుల కర్తవ్యాన్ని గుర్తుచేసే చర్యగా భావిస్తున్నారు. 60 ఏళ్ల పైబడిన తల్లిదండ్రులు తమ పిల్లల నుంచి పోషణ పొందాలనే హక్కును చట్టం కల్పిస్తోంది. "సీనియర్ సిటిజన్ల భరణా, సంక్షేమ చట్టం - 2007" ప్రకారం, తల్లిదండ్రులు తమ పిల్లలపై లేదా చట్టబద్ధ వారసులపై వ్యాజ్యం వేయవచ్చు. ప్రభుత్వం ట్రైబ్యునళ్లను ఏర్పాటు చేసి, ఈ దావాలను పరిష్కరించే వీలును కల్పిస్తుంది. ఆస్తులు పంచుకున్న తర్వాత తల్లిదండ్రుల సంక్షేమాన్ని గాలికి వదిలేస్తున్న సంతానం కూడా మన సమాజంలో ఉంది. అయితే "సీనియర్ సిటిజన్ల భరణా, సంక్షేమ చట్టం - 2007ష లో కూడా ఇందుకు ఓ షరతు ఉంది. తల్లిదండ్రులు ఆస్తిని బహుమతిగా ఇచ్చిన తర్వాత కూడా భరణం అందకపోతే ఆ ఆస్తి బదిలీని రద్దు చేసుకునే అధికారం వారికి చట్టం కల్పిస్తుంది. ఈ చర్యలు వృద్ధుల జీవితాల్లో గౌరవాన్ని తీసుకురావడమే కాకుండా, సమాజంలో బాధ్యతతో కూడిన కుటుంబ వ్యవస్థను నిలబెడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన విధానం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పలువు అభిప్రాయపడుతున్నారు.

## యాజమాన్యం తీరుపై సీఎం రేవంత్ అసహనం

### పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశం




సిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో మేనేజ్‌మెంట్ వ్యవహరించిన తీరుపై అసహనం వ్యక్తం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. మంగళవారం ఉదయం ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు. ఘటన జరిగిన ప్రాంతంలో అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగి 24 గంటలు దాటినా యాజమాన్యం ఘటన జరిగిన ప్రాంతానికి రాలేదు. ఈ విషయంలో యాజమాన్యం వ్యవహరించిన తీరుని తప్పుబట్టారు. పరిశ్రమలో బాయిలర్స్ డైరెక్టర్స్ అధికారులు తనిఖీలు చేశారా? తనిఖీ చేసి ఏమైనా సమస్యలు గుర్తించారా? బాయిలర్ల పని తీరుపై యాజమాన్యానికి ఏమైనా సూచనలు చేశారా? అని అధికారులను ప్రశ్నించారు. యాజమాన్యంలోని సభ్యులను విచారణలో భాగం చేయాలన్నారు. అలాగే పరిశ్రమకు అనుమతులు భద్రతా ప్రమాణాలపై ఆరా తీశారు. గతంలో ఈ పరిశ్రమలో ఏమైనా ప్రమాదాలు జరిగాయా అధికారులను అడిగారు. ఊహాజనిత సమాధానాలు చెప్పవద్దని, ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఇప్పటికే తనిఖీ చేసిన అధికారులతో కాకుండా, కొత్త వారితో విచారణ జరిపించాలన్నారు. ప్రమాద ఘటనపై నివేదిక కోసం నిపుణుల కమిటీని నియమించాలని సూచించారు. నిపుణులతో చర్చించి ఆ తర్వాత సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. కార్మికులకు బీమా సదుపాయం గురించి అడిగి తెలుసుకున్నారు. సిగాచీ పరిశ్రమకు సంబంధించిన మొత్తం సమాచారం సేకరించాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ రిపీట్ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని పరిశ్రమల్లో తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాద సమయంలో మానవత్వంతో వ్యవహరించాలని, పరిహారం విషయంలో తీసుకున్న నిర్ణయం చెప్పాలని కంపెనీ ప్రతినిధులను అడిగారు. దీనిపై యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫ్యాక్టరీలో పని చేసే కార్మికుల నైపుణ్యాల గురించి ఆరా తీశారు ముఖ్యమంత్రి. మృతుల కుటుంబాలకు తక్షణ సాయం కింద లక్ష రూపాయలు, గాయపడినవారికి 50 వేలు అందించాలని అధికారులను ఆదేశించారు. గాయపడినవారికి మెరుగైన వైద్యం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచన చేశారు. వైద్య ఖర్చుకు వెనుకాడవద్దని, ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాల పిల్లలు చదువుకునేందుకు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదివించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న సహాయక చర్యలను నిరంతరాయంగా కొనసాగించేందుకు, వాటిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వం తరఫున కమిటీని ఏర్పాటు చేశారు. మరోవైపు మృతుల్లో ఎక్కువగా తమిళనాడు, బీహార్, జార?ండ్ వాసులు ఉన్నారు. అయితే మృతుల సంఖ్య ఇంకా పెరుగుతోంది. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇప్పిస్తామని అన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి పరిహారం ఇప్పించేలా అధికారులు చూడాలన్నారు.

## బాలానగర్ ఫ్లై ఓవర్ పై ఘోర రోడ్డు ప్రమాదం...




హైదరాబాద్ బాలానగర్ ఫ్లై ఓవర్ పై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి పంచనామా రాస్తున్న పోలీసులను డీసీఎం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం (జులై 01) జరిగిన ఈ ప్రమాదంలో.. ఎస్సై రెండు కాల్లు విరగటంతో పరిస్థితి విషమంగా మారింది. బాలానగర్ నుంచి కూకట్ పల్లి వైపు నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని కారు ఢీకొట్టడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకుని పరిశీలించారు. చనిపోయిన వ్యక్తి పంచనామా చేస్తున్న పోలీసులను డీసీఎం ఢీకొట్టింది. దీంతో రాత్రి విధుల్లో ఉన్న ప్రొఫెషనల్ ఎస్సై వెంకటేశం కు తీవ్ర గాయాలు అయ్యాయి. రెండు కాళ్ళు విరిగి పోవటంతో పరిస్థితి విషమంగా మారింది. ఘటన జరిగిన వెంటనే చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. పోలీసుల అదుపులో కారు, డీసీయం డ్రైవర్లు ఉన్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## రోడ్డు ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలి



-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...

కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రమాదాలు జరిగే చోట్లను, జిల్లా యంత్రాంగం తరఫున తీసుకోవాల్సిన చర్యలను గురించి పోలీస్ కమిషనర్ పి పి టి ద్వారా వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు శాఖ సూచించిన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట్లలో నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రోడ్లు భవనాల శాఖ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట్ల కొత్తగా యూ టర్న్ ఏర్పాటు చేయాలన్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న చోట్ల యూటర్న్ మూసివేయాలని సూచించారు. సూచిక బోర్డులను పెంచి వాహనదారులకు మార్గదర్శకాలు సూచించాలన్నారు. వేగ నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ అత్యాధునిక కెమెరాల సహాయంతో ట్రాఫిక్ పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. నిబంధనలు పాటించని వాహనాలను ఈ కెమెరాలు ఆటోమేటిక్ గుర్తిస్తాయని, వాహనదారులపై ట్రాఫిక్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓ మహేశ్వర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, ఏసీపీలు సిఐలు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులో ముంపునకు గుర్హైన కాలనీనీ సందర్శించిన భువనగిరి ఎమ్మెల్యే....



**-కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**
**-కాలనీకి కావాల్సిన నదు పాయాలపై సంబంధిత అధికారులతో సమీక్ష....**
**యాదాద్రి భువనగిరి జిల్లా జులై / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ పరిధిలోని హుస్నేనాబాద్ కాలనీ లో బస్వాపురం రిజర్వాయర్ ప్రాజెక్టులో ముంపుకి గురైనా బిఎన్ తిమ్మాపురం గ్రామస్తులకు కేటాయించిన స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు లతో కలిసి మంగళవారం రోజు పరిశీలించారు. కాలనీకి కావాల్సిన అన్ని సదుపాయాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. గ్రామస్తుల కోరిన విధంగా కొత్త రోడ్డు సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. భూ నిర్వాసితులు గ్రామాన్ని , ఇంటిని నిర్మించుకునేందుకు గ్రామస్థులతో మాట్లాడి త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని స్థానిక శాసన సభ్యులు చెప్పారు. కాలనీలో త్వరగా మంచి నీటి , రోడ్డు , డ్రైనేజీ వంటి సదుపాయలు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదు...



**-అందరితో కలిసి మెలిసి ఉంటూ అందరికీ ఉపయోగపడిన విధులు నిర్వహిస్తే మంచి గుర్తింపు వస్తుంది...**
**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**
**చిన్న శంకరంపేట జూలై 1(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు ఉద్యోగవిరమణ తప్పదని, విధి నిర్వహణలో అందరితో కలిసి మెలిసి ఉంటూ పనులు చేపడితే ప్రజలలో మంచి గుర్తింపు వస్తుందని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండిపోతారని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు, చిన్న శంకరంపేట మండల తహశీల్దార్ మన్నన్ ఉద్యోగ విరమణ సన్మాన సభ కార్యక్రమానికి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయనను స్థానిక నాయకులు, అధికారులు, జర్నలిస్టులు, ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు, విధి నిర్వహణలో ఆయన చేసిన పనులను గుర్తు చేస్తూ అభినందించారు, తహసిల్దార్ అంటే మండల మేజిస్ట్రేట్ అని ఫీల్ అవ్వకుండా కార్యాలయానికి ఎవరికి వచ్చిన వారి సమస్యను పూర్తిగా విని వారి సమస్యలు తీర్చేందుకు వారికి సలహాలు ఇస్తూ ఎంతో సహాయ సహకారాలు అందించారని స్థానిక నాయకులు అన్నారు, ఆర్డిఓ రమాదేవి, జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ లో మాట్లాడుతూ ఉద్యోగరీత్యా మన్నన్ అధికారుల ఆదేశాల మేరకు ప్రతి పనిని పూర్తి చేశారని, ఏ పని చెప్పినా నవ్వుతూ తప్పకుండా చేస్తాను సార్ అంటూ పని చేసేవాడని రెవెన్యూ శాఖలో ఇలాంటి అధికారులు ఉండడం చాలా తక్కువ అని, కొనుగోలు కేంద్రాలు, భూభారతి రెవెన్యూ సదస్సులు, తోపాటు ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన తహసిల్దార్ మన్నన్ ముందు ఉండేవారని, రెవెన్యూ శాఖలో ఇలాంటి ఉద్యోగులు ఉండడం చాలా తక్కువని పదవి విరమణ పొందడం బాధాకరమైన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు పదవి విరమణ తప్పదని వారన్నారు, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి మాట్లాడుతూ తహశీల్దార్ అంటే ఒక మండల మేజిస్ట్రేట్ లాగా కాకుండా అందరితో కలిసిమెలిసి ఉండే తహసిల్దార్ మన్నన్ పదవి విరమణ పొందడం, మండలంలో ఏమైనా సమస్యలు ఉంటే వాటికి సూచనలు సలహాలు అందించాలని, ఆయన అందరితో కలిసిమెలిసి ఉంటూ ఎవరికి ఎలాంటి భూ సమస్య వచ్చినా వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తూ సలహాలు అందించే వారిని వారు కొనియాడారు, తహసిల్దార్ మండలం తన కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఉండాలని ఆయనకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కల్పించాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, చేగుంట తహశీల్దార్ శ్రీకాంత్, రామాయంపేట తహసిల్దార్ రజనీకుమారి, నార్సింగి తహసిల్దార్ షేక్ కరీం, మెదక్ తాసిల్దార్ లక్ష్మణ బాబు, మనోహరాబాద్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తూప్రాన్ తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో దామోదర్,%తీవం౦% జిల్లా అధ్యక్షులు మహేందర్ గౌడ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రాజు, చంద్రశేఖర్, సంతోష్, గౌస్ ఉద్దీన్, డాక్టర్ పెంటా గౌడ్, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, రాజిరెడ్డి, సానా సత్యనారాయణ, గోపాల్ రెడ్డి, చిరంజీవి,రాజశేఖర్ రెడ్డి, మోహన్ నాయక్, రాజాసింగ్, వివిధ గ్రామాల వివిధ పార్టీల నాయకులు, రెవెన్యూ అధికారులు, చిన్న శంకరంపేట మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అప్పగించాలని ర్యాలీ ధర్నా



**జహీరాబాద్, జులై 1 (మన వార్త):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం హెూతి కె లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి జహీరాబాద్ తహసీల్దారు కార్యాలయం ముందు ధర్నా చేశారు. సీపీఎం జహీరాబాద్ ఏరియా కమిటి సభ్యులు మహిపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కొంత వాగ్వాదం జరిగింది. అనంతరం జరిగిన చర్చల్లో ఈ నెల 7 వ తేది లోపు అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పగిస్తామని సంబధిత శాఖ అధికారిక బాధ్యులు స్పష్టం చేశారు. 7 వ తేది వరకు ఇండ్లను అప్పగించక పోతే నేరుగా వెళ్లి ఇండ్లల్లో ఉంటామని లబ్దిదారులకు తేల్చి చెప్పారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలి....



**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇండ్ల పనులు శరవేగంగా నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.మంగళవారం రోజు ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిర్ణిత సమయంలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవాలన్నారు. ఇండ్లకు సంబంధించిన మెటీరియల్ ను తెచ్చుకోవడానికి డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా లోన్ ఇప్పించి ఇండ్ల పనులు చేపట్టాలన్నారు. ఎంత తొందరగా పూర్తి చేసుకుంటుంటే ప్రభుత్వం ప్రతి సోమవారం మీ ఖాతాలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తుందన్నారు. అనంతరం మందనపల్లిలో ఉన్న రేషన్ దుకాణాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జూన్ , జూలై , ఆగస్టు మాసాలకు లబ్ధిదారులకు బియ్యం సరఫరా అయిపోయిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రేషన్ దుకాణంలో ఉన్న బియ్యం బస్తాల స్టాక్ ను పరిశీలించారు. అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించిన మానవ హక్కుల కమిషన్ చైర్మన్...



**-పేషెంట్లకు నాణ్యమైన వైద్యం అందించాలి...**
**-తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జులై / 01 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**

వివిధ రోగాలతో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన వైద్యం అందించాలని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ అన్నారు. మంగళవారం రోజు చౌటుప్పల్ మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు .హాస్పిటల్ లోని మెడికల్ , క్యాజువాలిటీ , ఐసీయూ , మెడికల్ కేర్ , జనరల్ సర్జికల్ వార్డు , మెడికల్ స్టోర్ , దయాలసిస్ , ఎక్స్ రే తదితర వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న ఇన్ పేషెంట్ , అవుట్ పేషెంట్ , తదితరులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో కావలసిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ హస్పటల్ స్థితిగతులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్ ను పరిశీలించిన తర్వాత సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్పిటల్ నిర్వహణ తీరు మంచిగా ఉందని కొనియాడారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ తో మాట్లడారు. కాంట్రాక్టర్ కమిషనర్ కు నిర్మాణ పనులు చివరి దశకు వచ్చాయని త్వరగా పనులు పూర్తి చేసి ఇవ్వడం జరుగుతుందని కాంట్రాక్టర్ వివరించారు. వైద్య సిబ్బంది అందు బాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లావైద్యాధికారి మనోహర్ , హాస్పిటల్ సూపర్డెంట్ చిన్నా నాయక్ , డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ యశోద సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సేవ సంక్షేమ కార్యక్రమాల్లో మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృది



**-పరుస్తాం... మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్...**
**-రామాయపేటజి...**
**జూలై 1(మన వార్త ప్రతినిధి నరేందర్)**

అభివృద్ధి సంక్షేమ సేవా కార్యక్రమాల్లో రామాయంపేట మండలం తో పాటు మెదక్ నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ ముందుకు పోవడం సాగుతుందని, పదేళ్ల పాలనలో ఎవరిక్కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు రాలేవని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక సొంతింటి కల నెరవేరాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరుగుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ అన్నారు,రామయంపేట మున్సిపల్ పట్టణంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సుడిగాలి పర్యటన చేశారు, మున్సిపల్ పరిధిలో సుమారు ఏడు కోట్ల యాభై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న పనులకు ఆయన శంకుస్థాపన చేశారు, అనంతరం ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు, రామాయంపేటలోని చిత్తారమ్మ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ పూజారులు ఆయనకు పూర్ణకుంభం తో ఘన స్వాగతం పలికారు, ఐదవ వార్డులో హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు, రామాయంపేట పట్టణంలో టీపీసీసీ రాష్ట్ర నాయకుడు చౌదరి సుప్రభాతారావు ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ కు పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు హాజరై ఘన స్వాగతం పలికారు, ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం, అదేవిధంగా మూత్రశాలలు ఏర్పాటు చేయాలంటూ పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ కు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ను నాయకులు కార్యకర్తలు శాలువాల పూలమాలతో ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల పాలనలో గత ప్రభుత్వం ఎక్కడ కూడా పేదవారికి ఇండ్లు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక పేదోడి సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇందిరమ్మ ఇల్లు అందివ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు, అభివృద్ధి సేవా సంక్షేమ కార్యక్రమాలలో మెదక్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తూ ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు, రైతులను ఆదుకునేందుకు రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి పథకాలు తీసుకువచ్చి రైతులను ఆదుకోవడం జరుగుతుందని, పేదోడు కూడా ఆరోగ్యంగా ఉండాలని నాణ్యమైన బియ్యాన్ని తినాలని ఉద్దేశంతో ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దేవేందర్, టిపిసిసి రాష్ట్ర నాయకుడు చౌదరి సుప్రభాత రావు, మాజీ జెడ్పిటిసి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, దేమే యాదగిరి, చిలుక గంగాధర్, సుందర్ సింగ్, మాజీ సర్పంచ్ల ఫోరం రాష్ట్ర నాయకులు మహేందర్ రెడ్డి,కొండల్ రెడ్డి, అల్లాడి వెంకటేష్, స్వామి, విప్లవ కుమార్, డాకి స్వామి, దత్తు సాగర్, వినయ్, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, దామోదర్, తదితరులు పాల్గొన్నారు

## లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు...



**-స్కానింగ్ సెంటర్ల యొక్క రిజిస్ట్రేషన్ రద్దు...**
**-నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తాం...**
**-మొదటిసారి తప్పు చేస్తే 10 వేలు జరిమానా..3 సంవంత్సరాలు జైలు శిక్ష...**
**-రెండవసారి తప్పు చేస్తే 5 సంవత్సరాలు జైలు శిక్ష 50 వేలు జరిమానా...**
**-లింగ నిర్ధారణ ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 8074261809 గల గోడ పత్రిక ఆవిష్కరణ...**
**-డాక్టర్ లందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి జరిమానా విధించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు హెచ్చరించారు.

మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ గారి ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా అప్రోప్రీయే ట్ అథారిటీ కమిటీ పిసిపి ఎన్డిటి చట్టము సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల 1994 పిసి అండ్ పిఎన్ డిటి అమల్లోకి వచ్చిందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలు విధిగా నిర్దేశించిన రూల్స్ ప్రకారము నిర్వహించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించినట్లయితే స్కానింగ్ సెంటర్ల యొక్క రిజిస్ట్రేషన్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. చట్ట ప్రకారం డాక్టర్లు సిబ్బంది , నిర్వాహకులు ప్రత్యక్షంగా , కానీ పరోక్షంగా కాని చేసిన మొదటి తప్పుకు రూపాయలు పది వేలు జరిమానా , మూడు సంవంత్సరాలు జైలు శిక్ష రెండవ సారి తిరిగి తప్పు చేస్తే ఐదు సంవత్సరాలు జైలు శిక్ష 50 వేలు జరిమానా విధించబడుతుంది.లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టము నిబంధనలు ఉల్లంఘించిన స్కానింగ్ సెంటర్ల పై తీసుకోనున్న చర్యలపై , అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. లింగ నిర్ధారణ ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 8074261809 గల గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేస్తూ డాక్టర్స్ అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,అడిషనల్ డి సి పి లక్ష్మి నారాయణ, జిల్లా వైద్య అధికారి మనోహర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వార్డు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలి...



**-మున్సిపల్ కార్యాలయంలో మొక్కలు నాటిన అదనపు కలెక్టర్...**
**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వార్డు అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు సమస్యలు పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. మంగళ వారం రోజు 100 రోజుల ప్రణాళిక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్స్ , సిబ్బందితో అదనపు కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వార్డు ఆఫీసర్స్ ప్రతి రోజు వార్డులలో పర్యటించి వార్డులో ప్రజల సమస్యలు ఎప్పటికపుడు పరిష్కరించాలని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు. బిల్ కలెక్టర్ మరియు వార్డు ఆఫీసర్స్ సమన్వయం చేసుకుంటూ కలిసి వార్డులలో ప్రజలకు అందుబాటులో ఉండవలిసినదిగా ఆదేశించడం జరిగింది. వార్డులలో నీటి సమస్య, లైట్స్ , చెత్త ట్రాక్టర్ 2 రోజులకు ఒకసారి వచ్చే విధముగా చూడాలి అని చెప్పడం జరిగింది. వర్షా కాలం మొదలవుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డులలో మురుగు నీరు నిల్వ ఉన్న దగ్గర ఆయిల్స్ బాల్స్ ను ఉపయోగించి శుభ్రత పాటించాలన్నారు. సిబ్బంది యొక్క హాజరు రిజిస్టర్ తప్పక నిర్వహించాలన్నారు. వార్డులో ఆర్.పి లు తిరుగుతూ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసేలా సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ లింగ స్వామి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలి




**–వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్...**

**హనుమకొండ జులై 01(మనవార్త ప్రతినిధి):**నేరాల నియంత్రణతో పాటు, నేరస్థులను పట్టుకోవడంలో పోలీస్ అధికారులు ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు.జూన్ నెల సంబంధించి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు.వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండిరగ్‌లో వున్న కేసులను సమీక్ష జరపడంతో పాటు పెండింగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణకై ఆర్బన్, మున్సిపల్,గ్రామ స్థాయిల్లోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విలేజ్ పోలీస్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేయాలని,ప్రతి వి.పి.ఓ వద్ద, నేరాల నియంత్రణకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇక ఉదయం 6గంటల వరకు పెట్రొలింగ్ కొనసాగించాలని,అలాగే పెట్రోలింగ్ నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన విధులపై ముందుగానే స్టేషన్ అధికారులు తెలియజేప్పాల్సి వుంటుందని. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి అంశంపై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగిప్పుడు పోలీస్ అధికారులు సంబంధిత ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో రోడ్డు ప్రమాదాలకు గల కారణలపై క్షేత్ర స్థాయిలో సమీక్ష జరపాలని సిపి తెలిపారు.యువతను రక్షించుకోవడంలో భాగంగా డ్రగ్స్ అలవాటు పడి పోలీసులకు చిక్కిన యువతను పునరావస కేంద్రాలకు తరలించి చికిత్స అందించేందుకు కార్యచరణ ప్రణాళికను రూపోందించాలని,పోలీస్ కమిషనర్ తెలియజేసారు.పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ తప్పనిసరిగా కేసులను నమోదు చేయాలని,ప్రధానంగా ప్రజావాణి నుండి ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా,రాజమహేంద్రనాయక్, అంకిత్‌కుమార్,వరంగల్,జనగాం ఏఎస్పీలు శుభం,చేతన్,అదనపు డిసిపిలు ప్రభాకర్,బోనాల కిషన్‌ఇ రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు,ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గోన్నారు.


# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి




**–జిల్లా కలెక్టర్, డి ఎం హెచ్ ఓ...**

**హనుమకొండ, జుల్కై 01(మనవార్త ప్రతినిధి):**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా వైద్యవృత్తికి న్యాయం చేకూర్చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిస్ అన్నారు.బి ఎస్ రాయ్ వైద్యరంగంలో చేసిన సేవలు గుర్తుగా జుల్కై 1న భారతదేశంలో డాక్టర్స్ డే నిర్వహించుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో డాక్టర్స్ డే పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజలను చేసి కలెక్టర్ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరు అయ్యి జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా వైద్య అధికారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేసినారు.ప్రతి పేదవాడికి వైద్యం అందాలని మరియు ఆరోగ్య తెలంగాణ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని,తాను కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయ్యానని,ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయ్యేవిధంగా ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీని ప్రోత్సహించాలని కోరినారు.ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు వినియోగించుకోవాలని,ప్రతి వైద్యుడు అంకితభావంతో ప్రజలకు మెరుగు మెరుగైన సేవలు అందించాలన్నారు.అడిషనల్ కలెక్టర్ శ్రీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో డాక్టర్ల యొక్క సేవలు మరువలేనివని అందరికీ జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసినారు.కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపల్ కె. రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.సి రాయ్ సేవలు మర్చిపో లేవని, ప్రతి పేదవానికి వైద్య సేవలు అందాలని, ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో ఎన్నో మార్పులు తీసుకొస్తునది తెలియజేశారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అక్కయ్య మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా,సమన్వయం తో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిద్దామని,ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించే లా,నమ్మకం కలిగేలా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు.జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య ని, కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె రామ్కుమార్ రెడ్డి ని, అడిషనల్ వైద్య అధికారిడాక్టర్ టి.మద మోహన్ రావు ని, జిల్లా ఇమ్యూనిజషన్ అధికారి డాక్టర్ మహేందర్ ని , జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారి డాక్టర్ హిమబిందు ని, ప్రోగ్రామ్ అధికారి ఎం సి హెచ్ డాక్టర్ మంజుల ని,ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇన్ సిడి డాక్టర్ అహ్మద్ గారిని,జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించడం జరిగినది.హన్మకొండ జిల్లాలో పనిచేస్తున్నటు వంటి వైద్యులలో హాస్టల్స్ మరి స్కూల్స్ సందర్శన ఎక్కువ చేసిన డాక్టర్స్ ని మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం లో టిడి ఏ వి ఆర్,అస్వ అందుబాటులో ఉంచినటువంటి మరియు అత్యధిక సంఖ్యలో ఇంజక్షన్లు ఇచ్చినటువంటి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాల కు ప్రశంసా పత్రాల ప్రధానం చేయడం జరిగింది.వైద్యుల క్రీడాఉత్సవాలలో బహుమతులు పొందిన వైద్యులకు ప్రశంస పత్రము,కప్ బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు,బస్తీ, పల్లె దవాఖాన వైద్యాధికారులు,ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు,అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీ కోలా రాజేష్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టా రద్దు చేయాలని కలెక్టర్ కు పిర్యాదు



**శంకరపట్నం:జూలై01(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** అక్షరాస్యత లేని తమను మోసపూరితంగా భూమిని పట్టా చేసుకున్నారని సదరు వ్యక్తి రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన చింతిరెడ్డి శాంతమ్మ జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు.భాధిరాలు శాంతమ్మ మంగళవారం విలేకరుల ఎదుట తమ గోడు వెళ్లబోసుకుంది.శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన చింతిరెడ్డి పుల్లారెడ్డి,శాంతమ్మకు సంతానం లేకపోవడంతో దగ్గరి బంధువైన గూడెపు సంతోష్ రెడ్డి తండ్రి వీరారెడ్డిలు జీవితాంతం కంటికి రెప్పలా చూసుకుంటామని నమ్మబలికించాడు.దీంతో బ్యాంకులో రుణం తీసుకునేందుకు మాటిగేజు చేసుకుంటానని నమ్మబలికించి ఇద్దరికీ చెందిన భూములు కొనుగోలు చేసినట్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని శాంతమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.కొన్నేళ్ల క్రితం పుల్లారెడ్డి మరణించగా ఒంటరిగా ఉంటున్న శాంతమ్మ ఆలనా పాలనా చూసుకోకుండా భార్య భర్తల పేరిట ఉన్న 7 ఎకరాల భూమిని సంతోష్ రెడ్డి అనే వ్యక్తి పేరిట పట్టా చేయించుకున్నాడు.కాగా అక్షరాస్యత రాని తనకు అక్షరాలు వచ్చినట్లు దొంగతనంగా పట్టా మార్పిడిలో సంతకాలు చేయించుకున్నారని ఆరోపించారు.మోసపూరితంగా అక్రమంగా సంతోష్ రెడ్డి చేసుకున్న పట్టాను రద్దు చేసి తన పేరిట పట్టా అమలు పరుచాలని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో శాంతమ్మ పేర్కొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోరే దేవత పెద్దమ్మ తల్లి



**– కన్నూర్ ముదిరాజ్ కుల సంఘ అధ్యక్షులు కిన్నెర తిరుపతి...**

**– కమలాపూర్ మన వార్త ప్రతినిధి ( ఎలిమి రాజు ) ( జులై 1 )...**

కన్నూర్ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కన్నూర్ ముదిరాజ్ కుల సంఘ అధ్యక్షులు కిన్నెర తిరుపతి అన్నారు. కన్నూర్ లో బోనాల పండగ సందర్భంగా కిన్నెర తిరుపతి మాట్లాడుతూ కన్నూర్ గ్రామంలో గత 20 సంవత్సరాల క్రితం బోనాల పండుగ జరిపామని మళ్లీ తిరిగి ఇప్పుడు పెద్దమ్మ తల్లి బోనాల పండుగ జరుపడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. కన్నూర్ గ్రామంలో ముదిరాజుల దైవమైన పెద్దమ్మ తల్లి కి అన్ని రకాల నైవిద్యాలతో బోనాల పండుగ చేయడం జరిగిందని ఆయన అన్నారు.కన్నూర్ ప్రజలు, రైతులు, అన్ని వర్గాల వారు సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ పెద్దమ్మతల్లిని ప్రార్థిస్తూ పెద్దమ్మ తల్లి బోనాల పండుగను కన్నూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని అయన అన్నారు. పెద్దమ్మ తల్లి బోనాల జాతరలో పెద్దమ్మ తల్లి వేషాధారణ, పోతురాజుల వేషాదరణ, కన్నూర్ గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. పెద్దమ్మ తల్లి బోనాల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించిన ముదిరాజ్ కుల సంఘ నాయకులకు, సభ్యులకు కన్నూర్ గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు. పెద్దమ్మ తల్లి బోనాల జాతరకు సహకరించిన ముదిరాజ్ కుటుంబ సభ్యులందరికీ కిన్నెర తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షులు బచ్చల చంద్రమౌళి, కోశాధికారి నూనె విగ్నేశ్వర్, సభ్యులు, నూనె మొగిలి, చెక్క రాజు, నూనె అశోక్,పిట్టల శ్యామ్, బచ్చల శ్రీనివాస్, నూనె సంపత్ మరియు పాడాల్దాస్ నూనె సారయ్య , గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు...





**– రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు...**

**– సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బాల బాలికలను రక్షించడంలో భాగంగా....**

**దేవరకద్ర ప్రతినిధి,జులై01(మన వార్త జి.రవికుమార్)**

వనపర్తి జిల్లా మదనాపురం మండలం కొత్తపల్లి గ్రామంలో నూతన గ్రామ స్థాయి బాల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కమిటీకి చైర్మన్ గా స్పెషల్ ఆఫీసర్ తహసీల్దార్ జె.కె మోహన్ మరియు పంచాయితీ కార్యదర్శి టీ.రవిప్రకాష్ ,కన్వీనర్ గా స్కూల్ హెడ్ మిస్ట్రెస్ పుష్పలత, సువర్ణ( అంగన్వాడీ టీచర్) మెంబెర్స్ గా నాగమణి (ఆశావర్కర్) ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి ,21 సంవత్సరాలు నిండని అబ్బాయికి పెళ్లిళ్లు చేయకూడదని,పిల్లలని బడికి మాన్పించి పనిలో ఉంచినట్లు అయితే బాల కార్మిక చట్ట కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా బాల్యవివాహాలు చేసిన,బాలల వేధింపులకు గురిచేసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 లేదా 112 మరియు పోలీస్ 100 వారికి సామాచారం అందించాలని తెలియజేశారు.దింతో పనులను చేసిన ప్రోత్సహించిన కూడా చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆర్డీఎస్ సోషల్ మోబిలిజర్ దివ్యభారతి తెలిపారు.

# పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య...



**నార్సింగి జూలై 1(మన వార్త ప్రతినిధి నరేందర్)**

ఆరోగ్య సమస్యలతో వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నార్సింగి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం రామాయంపేట మండలం సుతారిపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల స్వామి (35) వ్యవసాయ పనుల తో పాటు అప్పుడపుడు ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. గత రెండు సం క్రితం పొలం వద్ద చెట్లు నరుకుతుండగా ప్రమాదవశాత్తూ కింద పడడం వల్ల గాయల పాలయ్యాడు. అప్పుడు గాంధీ ఆసుపత్రి, నిమ్స్ ఆసుపత్రులలో గాయాలకు శస్త్ర చికిత్స జరిగిన పూర్తిగా ఆరోగ్యంగా కోలుకోలేదు. అప్పటి నుంచి ఆరోగ్య విషయం లో బాధ పాడుతూ ఉండేవాడనీ 30 జూన్, సోమవారం తన పెద్ద కుమారుడు దుర్గా ప్రసాద్ చదివే నార్సింగి లోని వసతి గృహానికి ఆటో లో వెళ్లి ఆసుపత్రికి తీసుకుని వెళుతున్నానని చెప్పి నార్సింగి - మీర్జాపల్లి రోడ్డు పై ఆటోను ఆపాడు. అక్కడ పురుగుల మందు తాగి కుమారుడు దుర్గా ప్రసాద్ కూర్చుని ఉన్న ఆటో వద్దకు వచ్చి వాంతులు చేసుకున్నాడు. విషయాన్ని గమనించిన దుర్గా ప్రసాద్ తన తల్లి అయిన ఏర్పుల లావణ్య కు తెలిపి 108 వాహనం లో రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 10 గం ప్రాంతంలో మృతి చెందాడు. మృతుని భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవి లాల్ నాయక్ఆధ్వర్యంలో



**–ట్రైకర్ చైర్మన్ బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకలు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 1 (మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ ఆధ్వర్యంలో, ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ జన్మదిన సందర్భంగా పాండురంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవతరగతి విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహకంగా పాడ్లు పెన్నులు పెన్సిల్లు వితరణ చేయడం జరిగింది,ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ మాట్లాడుతూ, విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదువుకుని తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, ఊరి పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా లక్ష్యాలను సాధించాలని పేద విద్యార్థులకు విద్యకు అవసరమైతే తనను సంప్రదించాలని, వారి విద్యాభివృద్ధికి తమవంతు సాయం చేస్తానని అన్నారు,అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం( టి యు ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఎండీ మంజూర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నదే భవిష్యత్తరాలు అంటే మీ గురించేనని, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ విద్యార్థులకు నిరుద్యోగులకు అన్యాయం జరిగిందనే, పోరాటం చేసి, ఆత్మబలిదానాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నదే మీ గురించని, పోటీతో చదివి లక్ష్యాలను సాధించి, ఉన్నత జీవితం గడపాలని అన్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవభక్తుని శ్రీనివాస్ గారు, సురేష్ గారు పాఠశాల ఉపాధ్యాయులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరామయ్య అంకయ్య బీసీ సెల్ మండల అధ్యక్షులు సోమయ్య జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బాషా, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగరాజు, జోషి, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు,

# విద్యుత్ షాక్ తో వ్యక్తం మృతి...



**నార్సింగి జూలై 1**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**

పొలం వద్ద స్టార్టర్ మరమ్మత్తులు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి వ్యవసాయ కూలీ మృతి చెందిన ఘటన నార్సింగి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి మండల కేంద్రానికి చెందిన వంజరి నర్సింహులు (32) మండల పరిధిలోని కాసులాపూర్ గ్రామానికి ఏశబోయిన గణేష్ వద్ద పొలం లో కూలి చేసుకుని జీవనం సాగించేవాడు. రోజూ మాదిరిగా నేడు మంగళవారం ఉదయం 6 గం లకు పని కోసం నార్సింగి లోని షాదుల్లాః బాబా దర్గా వెనుక గల గణేష్ కు చెందిన పొలానికి వెళ్ళాడు. అనంతరం సుమారు ఉదయం 10:30 గం పొలం లోని స్టార్టర్ వైర్లు సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య వంజరి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు.

## డాక్టర్స్ డే సందర్భంగా మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ సభ్యులు..




**నిజాం పేట జూలై 1 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా రామయంపేట లైన్స్ క్లబ్,ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రామాయంపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు దేమే యాదగిరి మాట్లాడుతూ లయన్స్ గవర్నర్ అమర్ నాథ్ ఆదేశానుసారం శుభ్ ఆరంబ్ కార్యక్రమంలో భాగంగా చెట్ల మొక్కలు నాటమన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ టీం సభ్యులు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం లో జిమ్ ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో రామయంపేట లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,లయన్స్ క్లబ్ సెక్రటరీ తిరుపతి గౌడ్,కోశాధికారి జిపి. స్వామి,వైస్ ప్రెసిడెంట్ శివ కుమార్, గుడ్ల శ్రీకాంత్, వినయ్ గౌడ్,నాయిని వెంకటేశం,యాద గౌడ్,అరుణ్ కుమార్,శ్రీకాంత్ గౌడ్, చంద్రకాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ...



**నిజాంపేట జూలై 1 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి సుజాత 26 వేలు,బెజమైన రాకేష్, కు 60, వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి,చేతుల మీదుగా అందించారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు నిరుపేదలకు వరం అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులకు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రాకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షుడు శ్రీశైలం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండలం కేంద్రంలో ఎంఆర్పిఎస్ సమావేశం



**వాజేడు జులై 1 మనవార్త**

ఎంఆర్పిఎస్ వాజేడు మండల అధ్యక్షులు చెన్నం స్వామి మాదిగ అధ్యక్షన,ఎంఆర్పిఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు ఇంచార్జ్ పుల్లూరి కరుణాకర్ మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షులు పేట సమ్మలు మాదిగ ఆధ్వర్యంలో సమావేశంలో ముఖ్య అతిథిగా ములుగు జిల్లా ఇన్చార్జిలు చాతాళ్ళ రమేష్ మాదిగ,తడుగుల విజయ్ మాదిగ మాట్లాడుతూ సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతల లేని నూతన సమాజ నిర్మాణం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని అన్నారు.మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగుల వృద్దులు,వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగింది.గుండె జబ్బుల ఉన్న చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు,ఆరోగ్యశ్రీ పథకం,ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు,తెల్ల రేషన్ కార్డు ప్రజలకు 6 కిలోల బియ్యం పెంపు మొదలగు ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని అన్నారు.ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని ,అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమలని అని అన్నారు.కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు.మాదిగల కోసం ముప్పై ఏళ్లుగా జరిగిన రాజీలేని పోరాటం విజయవంతమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు.ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమే అని అన్నారు.దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ లక్ష్యం సాధించే వరకు ఏ ఉద్యమం నిలబడలేకపోయాయి కాని ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు.కనుక సమాజానికి కృతజ్ఞతగా భవిష్యత్ ఉద్యమ కార్యాచణతో ముందుకు సాగుతామని అన్నారు.ఈ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు, నూగురు వెంకటపురం మండల ఇంచార్జ్ వావిలాల స్వామి మాదిగ,ఉపాధ్యక్షులు లేగల రవి మాదిగ,ప్రధాన కార్యదర్శి చిట్యాల రాజేష్, మాదిగ కార్యదర్శి జ్యోతి మాదిగ,సహాయ కార్యదర్శి రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి..



**-లి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, జులై 01( మన వార్త ప్రతినిధి):**

ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, వారి కాళ్ళ మీద వారు నిలబడే విధంగా మున్సిపల్, మెప్మా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని అర్పిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అర్పిల అందుబాటులో ఉన్న సంఘ సభ్యులను ఏదైనా పనిలో నిమగ్నమయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మున్సిపాలిటీ పరిధిలో కొన్ని యూనిట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందులో ముఖ్యంగా దోభి, వాటర్ ప్లాంట్ వంటి యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ అయాజ్ తెలిపారు. ప్రతి ఒక్కరు చెత్త సేకరణలో భాగస్వాములు అయ్యే విధంగా చూడాలని, హోమ్ కంపోస్టు తయారీ ప్రతి ఆర్పీ ఐదు చొప్పున లక్ష్యంగా తీసుకొని ఇంటి వద్దనే హోమ్ కంపోస్టు చేయాలన్నారు. రానున్న వర్ష కాలంలో వీలున్న ప్రతి ఇంటి వద్ద కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ప్రతి ఆర్పీ తమ సభ్యులతో బర్తన్ బ్యాంకు (ఫంక్షన్ కు ఉపయోగపడే వంట సామాగ్రి) చిన్న చిన్న కార్యక్రమాలకు ఉపయోగించేలా చూడాలన్నారు. మహిళల వల్లనే మున్సిపాలిటీ జీరో ప్లాస్టిక్ సాధ్యమవుతుందని, ఈ విషయాన్ని ప్రతి సంఘ సభ్యులకు వివరించి, వారు ప్లాస్టిక్ వాడకుండా ఉండేలా చూడాలన్నారు. సంఘ సభ్యులకు లోన్ ఇప్పించడం, సంఘంలో లేని వారిని గుర్తించి వారిని సంఘంలో ఉంచి వారికి కూడా లోన్ ఇప్పించాలన్నారు. %జ×+% గ్రూప్ లు ప్రతి ఆర్పీ గుర్తించి, వాటిని బ్యాంకులలో ఖాతాలు తీసి వారికి లోన్ ఇప్పించాలన్నారు. సంఘంలోని సభ్యులు లోన్ తీసుకొని కట్టని వారిని గుర్తించి లోన్ రికవరీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఎడిఎంసి మల్లీశ్వరి, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ శ్రీకాంత్, సి.ఎల్. అర్పిలు జ్యోతి, మంజుల, టి.ఎల్.ఎఫ్.ఆర్పీ సరళ, అర్పిలు పలువురు పాల్గొన్నారు.

## విపత్తుల నేపథ్యంలో ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకుండా సహాయక చర్యలు చేపట్టుటకు సిద్ధంగా ఉండాలి



**-ప్రజలకు ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**

**ములుగు జులై 1 మనవార్త**

విపత్తుల నేపథ్యంలో ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకుండా సహాయక చర్యలు చేపట్టుటకు సిద్ధంగా ఉండాలనీ, గోదావరినది, జంపన్న వాగు పరిసర ప్రాంతాల ప్రజలకు ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.జాతీయ విపత్తు ప్రతిస్పందన బృందం (ఎన్డీఆర్ఎఫ్) ను కోరారు.మంగళవారం జాతీయ విపత్తు ప్రతిస్పందన బృందం (ఎన్డీఆర్ఎఫ్) జిల్లా కు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని రామప్ప, లక్నవరం సరస్సులు, గోదావరి నది, జంపన్నవాగు నీటి ప్రవాహం గతంలో జరిగిన సంఘటనల గురించి (ఎన్డీఆర్ఎఫ్) బృందం నకు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ10 వ బెటాలియన్, విజయవాడ కమాండెంట్ ప్రసన్న కుమార్ ఆదేశాల ప్రకారం ఆర్ ఆర్ సి హైదరాబాద్ నుండి ఇన్స్పెక్టర్ ముకేష్ కుమార్ కమాండర్, ఏ ఎస్ ఐ సుధీర్, హెడ్ కానిస్టేబుల్ జగదీష్ తో 28 మంది ఒక టీం జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మూడు మాసం ల వర్ష కాలం ముగిసే వరకు జిల్లా లో ఉంటుందని అన్నారు.గోదావరి నది, జంపన్న వాగు పరిసర ప్రాంతాలు ఊరటం, నార్లాపూర్,మేడారం నీటి ప్రవాహ ప్రాంతాలను పరిశీలించి, అకాల వర్షం, విపత్తుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎన్డీఆర్ఎఫ్ బృందం ను కోరారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం నకు కావలసిన అన్ని ఏర్పాట్లను సమకూర్చాల్సిందిగా జిల్లా పంచాయతీ అధికారి కి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవ రాజ్, కలెక్టరేట్ డి సెక్షన్ పర్యవేక్షకులు శివకుమార్,
ఎన్డీఆర్ఎఫ్ బృందం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లిపర్తి లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి శ్రీరామ్...



**-రామాయంపేట...**

**జూలై 1 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

రామాయంపేట మున్సిపల్ పరిధిలోని గొల్లిపర్తిలో విష జ్వరాలు ప్రబలడంతో గ్రామంలో సుమారు 70 మంది వరకు అనారోగ్యాల గురై ఆస్పత్రి పాలయ్యారు, విషయం తెలుసుకున్న మండల వైద్యాధికారి హరిప్రియ హుటాహుటిన తన సిబ్బందితో గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు, రెండు రోజులుగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సందర్శించారు, గ్రామంలో పర్యటిస్తూ సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన ప్రజలకు సూచించారు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టూ ఎలాంటి పిచ్చి మొక్కలు పెరగకుండా చూడాలని ఒకవేళ పిచ్చి మొక్కలు ఉన్నట్టయితే వారిని వెంటనే తొలగించుకోవాలని ఆయన సూచించారు. నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, నీరు నీలో ఉన్నట్లయితే దోమలు వృద్ధి చెంది అనేక రోగాలు రావడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ నవ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరిప్రసాద్, మండల వైద్యాధికారి హరిప్రియ, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ జనసమితి మండల అధ్యక్షునిగా పల్లెర్ల శ్రీనివాస్ నియామకం..




**జమ్మికుంట, జులై 01( మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ జనసమితి పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షునిగా పల్లెర్ల శ్రీనివాస్ ని నియమిస్తున్నట్టు తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కన్వీనర్ మోరే గణేష్ తెలిపారు.తెలంగాణ జన సమితి యువజన విభాగంలో చురుకుగా పాల్గొని పలు సమస్యల పట్ల అనేక పోరాటాల్లో పాల్గొన్నటువంటి పల్లెర్ల శ్రీనివాస్ కి ఈ అవకాశం కల్పించాల్సిందిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముక్కెర రాజు, మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి ల సూచన మేరకు తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,ఎంఎల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిందని తెలిపారు.మునుముందు ప్రజల సమస్యల పట్ల పార్టీ బలోపేతం పట్ల కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా పల్లెర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు కి,మహిళా విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి,జిల్లా కన్వీనర్ మోరే గణేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## అడిషనల్ కలెక్టర్ ని కలిసిన దళితబంధు సాధన సమితి సభ్యులు..



**జమ్మికుంట, జులై 01( మన వార్త ప్రతినిధి):**

దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో సమితి సభ్యులు మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ ను కలిసి హుజురాబాద్ నియోజకవర్గంలోని దళితబంధు గ్రౌండింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలనీ కోరారు.గత నెల 25 న దళితబంధు గ్రౌండింగ్ మొదలుపెట్టారు కానీ ఇప్పటివరకు కేవలం ఒక లక్ష రూపాయలు ఉన్న కొంతమందికి మాత్రమే మంజూరు చేస్తున్నారు. రూ 490000 పైన రావాల్సిన వాళ్లకు కూడా గ్రౌండింగ్ వేగవంతం చేసే విదంగా ఎంపీడీఓ లకు, మున్సిపల్ కమిషనర్లకు, అలాగే మండలాల స్పెషల్ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలనీ కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వచ్చే లోపు పూర్తి స్థాయిలో ప్రతి లబ్ధిదారునికి ఏలాంటి షరతులు లేకుండ నిధులు మంజూరు చేయాలనీ కోరారు.అలాగే నియోజకవర్గం కొంతమంది వ్యక్తులు దళితబంధు ఆగిపోయింది అని వివిధ సోషల్ మీడియా గ్రూపులో సాధన సమితి పై తప్పుడు ప్రచారం చేస్తూ లబ్ధిదారులను తప్పుద్రోవ పాటించే ప్రయత్నం చేస్తున్న వారిపై కఠిన చెర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి సభ్యులు కోలుగూరి నరేష్, అకినపల్లి ఆకాష్, ఉదయ్ కుమార్, సౌజన్య పాల్గొన్నారు.

## వన మహోత్సవం పై సమీక్ష...



**జమ్మికుంట, జులై 01( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో జమ్మికుంట, వీణవంక మరియు ఇల్లందకుంట మండలాల కు సంబంధించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే వన మహోత్సవం పై మరియు వెబ్ సైట్ లో వచ్చిన మార్పుల పై జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఏ పి డి కృష్ణ, మూడు మండల లకు సంబంధించిన ఎంపిడిఓ లు భీమేసు, శ్రీధర్, పుల్లయ్య, మూడు మండల లకు సంబంధించిన ఎంపీఓ లు, ఏపీఓ లు, టెక్నికల్ అసిస్టెంట్ లు, పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్స్ డే వేడుకలు




**వేములవాడ జూలై 01 ( మన వార్త ప్రతినిధి)**

వేములవాడ:జాతీయ డాక్టర్స్ డే రైతుదినోత్సవంనుపురస్కరించుకుని వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు మున్నూరు కాపు సంఘంలో నిర్వహించారు. పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్లకు, చార్టెడ్ అకౌంటెంట్లకురైతులకు.శాలువాలు కప్పి, పూల మొక్కలు అందజేసి సత్కరించారు కార్యక్రమంలో పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోయినేని బాలయ్య మాట్లాడుతూప్రజలు డాక్టర్లను దేవుళ్లుగా భావిస్తారని ,కరోనా వంటి విపత్తుల సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించిన వైద్యులుమానవతా దృకృథానికి నిలువెత్తునిదర్శనమని ప్రశంసించారు. అలాగే రైతు దేశానికి వెన్నెముక లాంటివాడని కొనియాడారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోయినేని బాలయ్య, ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్,గౌరవఅధ్యక్షులు నామాల పోశెట్టి,బింగి శ్రీనివాస్,సంఘం కార్యవర్గ సభ్యులు కుల పెద్దలు తదితరులు ఉన్నారు

## ఎంపీ రఘునందన్ రావును పరామర్శించిన బిజెపి నాయకులు



**గజ్వేల్ జూలై 01 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఇటీవల కాలుకి శస్త్ర చికిత్స అయిన విషయం తెలుసుకొని వారిని మంగళవారం హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో పరామర్శించిన గజ్వేల్ బిజెపి మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మెదక్ ప్రజల గురించి ఆలోచించే నాయకుడు మెదక్ ఎంపీ రఘునందన్ రావు అని అన్నారు. స్థానిక ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని నాయకులు సిద్ధంగా ఉండాలని ఆశావాహుల జాబితాలు తయారు చేయాలని గుర్తు చేశారన్నారు. గజ్వేల్ మండలంలో పార్టీ పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు




**-డాక్టర్ వృతి అత్యంత పవిత్రమైనది ఎమ్మెల్సీ యాదవ రెడ్డి...**
**-లయన్స్ క్లబ్ సేవలు విస్తృతపరచాలి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి...**
**గజ్వేల్ జూలై 01 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ, లయన్స్ క్లబ్ ఆఫ్ మేధా, లయన్స్ క్లబ్ ఆఫ్ విస్డం, లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని డాక్టర్లకు సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు అనంతరం మొక్కలు నాటారు, నిరుపేదలకు గొడుగులు, గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, డాక్టర్ పెంటాచారి, డాక్టర్ లింగం, డాక్టర్ నాగమున్నయ్య మాట్లాడుతూ,లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, ప్రతి సంవత్సరం జూలై 1న డాక్టర్స్ డే ను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం సంతోషమని, లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతపరచాలని అన్నారు, డాక్టర్స్ వృత్తి ఎంతో పవిత్రమైందని, డాక్టర్లకు జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా, లయన్ రాంఫనిధర్ రావు, లయన్ పరమేశ్వర చారి, లయన్ డాక్టర్ కుమారస్వామి,లయన్ డాక్టర్ శ్రీనివాస్, లయన్ గుడాల రాధాకృష్ణ, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ మల్లేశం గౌడ్, లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్ బాలచంద్రం, లయన్ నాగేందర్, లయన్ సుధాకర్,లయన్స్ క్లబ్ సభ్యులు, డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు

## బెజుగామ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల కళ్ళల్లో ఆనందం చిట్కుల శివారెడ్డి...**
**గజ్వేల్ జూలై 01( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిటుకుల శివారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే ప్రభుత్వమని,నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తూ నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించే బృహత్తర కార్యక్రమం ప్రారంభమైందని, దశలవారీగా ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కృషి చేస్తోందని,రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రవి తేజ,కార్యదర్శి సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ..




**గంభీరావుపేట జూలై 1 మన వార్త ప్రతినిధి.**
తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్టు పోలీసులు వివరాల ప్రకారంగంభీరావుపేట గ్రామంలో శ్రీరామ గ్రామ సంఘ ను లక్కిరెడ్డి మహేశ్వర్ రెడ్డి ఇల్లు అద్దెకు తీసుకుని సంఘం సభ్యులు నిర్వహిస్తున్నారు జూన్ 30 తారీఖున ఉదయం 10 గంటలకు వచ్చి ఒదా 6 గంటలకు ఆఫీస్ కి తాళం వేసి ఇంటికి వెళ్ళినారూ,తిరిగి, మంగళవారం రోజు ఉదయం 10 గంటలకు ఆఫీసుకు వచ్చి చూసేసరికి ఆఫీస్ తాళం పగలగొట్టి ఉన్నది లోపలి వెళ్లి చూడగా వస్తువులు చిందర వందరంగా పడి ఉన్నాయి. లోపల ఉన్న బీరువాలో వస్తువులను కిందపడే వేశారు, కానీ ఎలాంటి విలువైన వస్తువులు పోలేవు ,ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో ఆఫీస్ తలుపులు పగలగొట్టి దొంగతనానికి ప్రయత్నించారు అని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని ఎస్సై ఎన్ రమాకాంత్ తెలిపారు.

## మేడారం, రామప్ప, లక్నవరం మరియు మల్లూరు నరసింహ స్వామి ఆలయం యాత్రకు ప్రత్యేక బస్ సౌకర్యం



**-లి హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్...**
**జమ్మికుంట, జులై 01( మన వార్త ప్రతినిధి):**
మేడారం, రామప్ప, లక్నవరం మరియు మల్లూరు నరసింహ స్వామి ఆలయం హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి ఈ నెల 6న సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం కలదని డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.హుజురాబాద్ డిపో నుండి ఉదయం 5:00 గంటలకు బయలుదేరి తిరిగి సాయంత్రం 6:00 గంటలకు హుజురాబాద్ కి చేరుకోబడునని ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సూపర్ లగ్జరీ బస్సుకు చార్జి పెద్దలకు రూ.800, పిల్లలకు రూ.500 గా నిర్ణయించబడినదని, అడ్వాన్స్ బుకింగ్ కొరకు ఈక్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. 9959225924, 9704833971, 9247159535, 9177324963 కి ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కుడా ఉన్నదని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.

## ఏసీబీ వలలో జిక్కిన అవినీతి తిమింగళం తలకొండపల్లి ఎమ్మార్వో నాగరాజు




**-తలకొండవల్లి.జులై 1 మన వార్త ప్రతినిధి...**
**-టపాకాయలు కాల్చి నంబరాలు చేసుకున్న రైతన్నలు...**
కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో నాగరాజు రూటే సపరేటు రైతన్నలకు నరకాసునిలా తయారైన తలకొండపల్లి ఎమ్మార్వో నాగరాజును కాసేపటి క్రితం ఏసీబీకి చిక్కారు.గత కొన్ని నెలలుగా వరుస కథనాలు ఎమ్మార్వో కార్యాలయం పైన ,ఎమ్మార్వో పైన వస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించిన రెవెన్యూ జిల్లా యంత్రాంగం.ఈరోజు అంతారం గ్రామానికి చెందిన రైతు పొలం తన పొలం మార్పు చేయడం కోసం ఒక లక్ష 50 వేలకు డబ్బులకు మాట్లాడుకుని ఈరోజు పదివేల రూపాయలు తీసుకుంటూ అడ్డంగా బుక్కైన తలకొండపల్లి ఎమ్మార్వో నాగరాజు. తలకొండపల్లి ఎమ్మార్వో ఆఫీస్ లో పని రైతన్నలు నరకం చూడ వలసిందే. ఒక్క ఫైలు కదలాల్ అన్న ఒక్క పని కావాలన్నా ఒక్కో పనికి ఒక్కో ధర నిర్ణయించి గత కొద్ది కాలంగా తలకొండపల్లి మండల పేద రైతులను పీడిస్తూ నరకాసునివ్వలే డబ్బులు వసూలు చేసిన ఎమ్మార్వో నాగరాజు.బడా బాబులకు ఒక లెక్క పేదలకు మరో లెక్కడబ్బులు ఇస్తేనే ఫైల్ ముందలికి కదిలే వ్యవస్థను తయారు చేసి ఎమ్మార్వో కార్యాలయం అంటేనే రైతులు బెంబేలెత్తే పరిస్థితికి తలకొండపల్లి తాసిల్దార్ కార్యాలయంలో నాగరాజు తీసుకువచ్చిన వైనం.రెవెన్యూ వ్యవస్థనే నాశనం చేసిన బూకాసురుడు ఎమ్మార్వో నాగరాజు.ఈరోజు ఎమ్మార్వో నాగరాజును ఏసీబీకి పట్టు పడడం రైతులు అందరూ హర్షం వ్యక్తం చేయడంతో పాటు ఎమ్మార్వో నాగరాజు ఏసీబీకి పట్టు పడడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## ఘనంగా డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్స్ డే పోస్టల్ డే వేడుకలు




**వేములవాడ జులై 01 ( మన వార్త ప్రతినిధి)**
జాతీయ డాక్టర్స్, చార్టెడ్ అకౌంటెంట్,, పోస్టల్ డే ను పురస్కరించుకుని వేములవాడ రాజన్న,లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్లకు, చార్టెడ్ అకౌంటెంట్లకు సీనియర్ పోస్ట్ మాన్ లకు శాలువాలు కప్పి, పూల బొకేలతో అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమానికి చార్టర్డ్ ప్రెసిడెంట్ గోస్కుల రవి తీగల వెంకటేశ్వరరావు ఎంజీఎఫ్ కోళ్ల శ్రీనివాస్ ఎంజీఎఫ్ రాపల్లి శ్రీధర్ జెర్సీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య మాట్లాడుతూ%-% ప్రజలు డాక్టర్లను దేవుళ్లుగా భావిస్తారని ,కరోనా వంటి విపత్తుల సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించిన వైద్యులు మానవతా దృక్పథానికి నిలువెత్తు నిదర్శనమని..... వేములవాడలోని నందిని హాస్పిటల్ ఎండి ఫిజీషియన్ డాక్టర్ పరశురాములు స్త్రీ ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ అరుణ డెంటల్ డాక్టర్ లహరి వేములవాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఇన్చార్జ్ డాక్టర్ పెరుగ తిరుపతి లను వేములవాడ లయన్స్ క్లబ్ ఘనంగా సత్కరించారు మారుమూల ప్రాంతంలో ఇంటింటికి సమాచారం అందించే విషయంలో రాజీ పడకుండా ఇతర దేశాల నుండి వచ్చే సమాచారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సైకిళ్లపై తిరిగి ఇంటింటికి సమాచారం చేరవేడేల్లో ఏనలేని కృషి చేస్తున్న వేములవాడ సబ్ పోస్ట్ మాస్టర్ రాజేందర్ రెడ్డి పోస్టల్ అసిస్టెంట్ కావ్య సత్యనారాయణ రాజేందర్ శాలువా పూల బొకేతో సత్కరించడం జరిగింది చార్టెడ్ అకౌంట్ వారు ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు వారధిగా నిలుచుని ప్రభుత్వ ఆదాయం లో కీలక పాత్ర పోషిస్తున్న కరీంనగర్ చార్టెడ్ అకౌంట్ సీనియర్ తోట ఆంజనేయులు ని శాలువా పూల బొకేతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్య, సెక్రటరీ ఈసంపల్లి శ్రీనివాస్, ట్రెజరర్ తోట శేఖర్, వైస్ ప్రెసిడెంట్ తంపుల సుమన్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.